నుండి,

శ్రీ చిన్న తాతయ్య ,

మిషన్ డైరెక్టర్, మెప్మా

***సర్క్యులర్ నెం. 450/D2/NUHM/2014-15, తేదీ 1 .10.2017***

**విషయము**: 2016-17 ఆర్థిక సంవత్సరము యొక్క అన్-టైడ్ ఫండ్ ఉపయోగించుట గురించిన –మార్గదర్శకాలు జారీచేయుట – గురించి

**సూచిక**: 1. జిల్లా పథక సంచాలకులను ఉద్దేశించి మిషన్ డైరెక్టర్ వారి ఉత్తర్వు సర్క్యులర్ నెం. 450/D2/NUHM/2014-15, తేదీ 15.03.2017.

2. జిల్లా పథక సంచాలకులను ఉద్దేశించి మిషన్ డైరెక్టర్ వారి ఉత్తర్వు సర్క్యులర్ నెం. 450/WHC/NUHM/D2/2014-15, తేదీ 12.06.2017.

3. జిల్లా పథక సంచాలకులను ఉద్దేశించి మిషన్ డైరెక్టర్ వారి ఉత్తర్వు ప్రొసీడింగ్ నెం. 450/D2/NUHM/2014-15, తేదీ 1.10.2017.

*****************

పట్టణ పేదరిక నిర్మూలనకు విశేష కృషిసల్పుతున్న మెప్మా సంస్థ పేదరిక నిర్మూలనలో ఆరోగ్యం కూడా ప్రముఖ పాత్ర పోషిస్తుందని గుర్తెరిగి మెప్మాలో సామాజిక ఆర్థిక కార్యక్రమాలతో సమానంగా ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమాలను కూడా విస్తృతంగా చేపట్టడం అందరికీ విదితమే. దీనిలో భాగంగా జాతీయ పట్టణ ఆరోగ్య మిషన్ మరియు పట్టణ పేదరిక నిర్మూలన పథకం (మెప్మా) సంయుక్త ఆధ్వర్యంలో ప్రతీ ఎస్.ఎల్.ఎఫ్. నందు రెండు మహిళా ఆరోగ్య సమితులను ఏర్పాటు చేయటం చేయడమైనది. ఏర్పాటుచేసిన మహిళా ఆరోగ్య సమితులకు 2014-15 మరియు 2015-16 సంవత్సరాలకు గాను అన్-టైడ్ ఫండ్ ను విడుదల చేసిన విషయం మీ అందరికీ తెలిసిందే. 2016-17 ఆర్థిక సంవత్సరానికిగాను అన్-టైడ్ ఫండ్ ను ఈ క్రిందివిధంగా వినియోగించగలరు:-

**అన్-టైడ్ ఫండ్ వినియోగ మార్గదర్శకాలు:**

1. మెప్మా హెడ్ ఆఫీస్ నుండి ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎకౌంటుకు ప్రతీ మహిళా ఆరోగ్య సమితి కొరకు రూ. 4,040/- లచొప్పున విడుదల చేయడమైనది.
2. సదరు మొత్తమునుండి రూ. 1470/- లను మహిళా ఆరోగ్య సమితి సమావేశాల నిర్వహణ కొరకు మరియు వాటి పరిధిలోని నిస్సహాయ సహాయుల నిదికోరకు వినియోగించుటకు సంబంధిత ***మహిళా ఆరోగ్య సమితికి*** పంపవలెను.
3. మరియు రూ. 2,570/- లను విమెన్ హెల్త్ క్లబ్ నకు ఈ క్రింద సూచించిన కార్యక్రమాల కొరకు పంపవలెను.
    a. రూ. 2,400/- లను నెలవారీ మెప్మా మెగా హెల్త్ క్యాంపులను ఏర్పాటు చేయుట కొరకు సంబంధిత ***విమెన్ హెల్త్ క్లబ్*** నకు పంపవలెను.
    b. రూ. 80/- లను ప్రతీ సంవత్సరం మాస్ ఆడిటింగ్ నిర్వహణ వినియోగం కొరకు సంబంధిత ***విమెన్ హెల్త్ క్లబ్*** కు పంపవలెను.
    c. రూ. 90/- లను ప్రతీ సంవత్సరం మాస్ పుస్తకాల (రిజిస్టర్-1 & 2) కొనుగోలు కొరకు సంబంధిత ***విమెన్ హెల్త్ క్లబ్*** కు పంపవలెను.
4. జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ లు అందరూ వినియోగ ధృవీకరణ పత్రమును (Utilization Certificate) ను MD మెప్మా కు వెంటనే పంపగలరు. పైన తెలిపిన విధముగా ది. 15.11.2017 లోపు అన్-టైడ్ ఫండ్ ను సంబంధిత మాస్ మరియు WHC లకు పంపి సూచించిన కార్యక్రమాల అమలుకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ఆదేశించటమైనది.

మిషన్ డైరెక్టర్

మెప్మా

1/11/2017

**ప్రతి:-**

**పథక సంచాలకులందరికీ మరియు జి.వి.ఎం.సి. & వి.ఎం.సి. పదాదికారులకు.**